ప్రజాశక్తి
గురువారం 2 అక్టోబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



అభివృద్ధి పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ నగరాభివృద్ధి పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 13వ డివిజన్ పాత మిట్టపాలెం, యనమలవారి దిన్నె, బలిజ పాలెం ప్రాంతాలలోని ప్రజా పార్కులలో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పార్కులలో అన్ని మౌలిక వస్తువులను నిర్దేశించిన సమయంలోపు కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధి. కారులను కమిషనర్ ఆదేశించారు. అనంతరం ఎస్.వి.జి.ఎస్ కళాశాల సమీపంలో మురుగునీటి కాలువలలో వ్యర్థాలను తొలగించే ఎక్స్కవేటర్ మిషన్ పనితీరును ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. నెల్లూరు నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, పబ్లిక్ హెల్త్ విభాగం రెవెన్యూ, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు ఉన్నారు.

ఆటో డ్రైవర్ సేవలో ప్రభుత్వం..!

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు లబ్దిచేకూర్చుందుకు ఏర్పాటు చేసిన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమానికి ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది..ఈ నెల 4వ తేదీన ఆటో డ్రైవర్ల ఖాతాల్లో నగదు జమ కానుంది...జిల్లా వ్యాప్తంగా ఇందుకోసం 18,902 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు..ఇందుకోసం రూ.28 కోట్ల 35 లక్షలు మంజూరు చేసింది... గత వైసిపి ప్రభుత్వంలో వాహన మిత్ర పథకం కింద 16,596 మందిని అవకాశం కల్పించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన 18 నిబంధనలతో సుమారు 16 వేల మందికి అర్హత దక్కలేదు.. ప్రభుత్వ సాయం పట్ల ఆటో డ్రైవర్లు సానుకూలంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం చలానా పేరా మళ్లీ తమ నగదు తీసుకోకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

- -18,902 మందికి అర్హత
- - నాడు రూ.10 వేలు, నేడు రూ.15 వేలు
- -రూ.28.35 కోట్లు విడుదల
- -16 నిబంధనలు, 16వేల మందిపై వేటు
- -4న లబ్ధిదారుల ఖాతాల్లోకి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకంతో తీవ్రంగా నష్టపోయిన ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి తీసుకొచ్చిన పథకం ఈనెల 4న అమలు చేయనున్నారు. గతేడాది ఈ పథకం అమలుకు నోచుకోలేదు. డ్రైవర్ల నుంచి తీవ్రమైన నిరసన వ్యక్తం కావడంతో ప్రభుత్వం వారికి ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చింది. అందులో భాగంగా జాబితా సిద్ధం చేసింది. ఇప్పటికే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న డ్రైవర్ల తుది జాబితాను రవాణాశాఖ అధికారులు ఫైనల్ చేశారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కమిషనర్, ఆర్టిఓ, డిటిసి అప్రూవల్ అయింది. రాష్ట్ర ప్రభుత్వం 18 నిబంధనలను తీసుకొచ్చింది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఆన్లైన్లో 19,530 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 18,902 మంది అర్హత సాధించారు. 156 దరఖాస్తులను తిరస్కరించారు. 472 దరఖాస్తులు పెండింగ్లో పడ్డాయి. ఇందుకోసం ప్రభుత్వం జిల్లకు రూ.28 కోట్ల 35 లక్షల, 30 వేల నగదు పంపిణీ చేయనుంది. ఈనెల 4న డ్రైవర్ల ఖాతాల్లో నేరుగా జమచేయనుంది. గత వైసిపి ప్రభుత్వంలో వాహన మిత్ర పథకం రూ.10 వేలు నగదు చెల్లించారు. జిల్లా వ్యాపితంగా 16,596 మందికి రూ.16 కోట్ల, 59 లక్షల 60 వేలు ఒక్కో ఏడాది చెల్లించారు. ప్రస్తుత ప్రభుత్వంలో 2,306 మంది అదనంగా ఎంపిక చేశారు. గతంతో పోల్చుకుంటే రూ.11 కోట్ల 75 లక్షలు అదనంగా అందజేస్తున్నారు.

16వేల మంది పథకానికి దూరం..!

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వార జిల్లా వ్యాపితంగా 16 వేలమంది దూరంగా ఉన్నట్లు సమాచారం. జిల్లా వ్యాపితంగా సుమారు 35 వేల ఆటోలున్నాయి. ఇందులో ప్రస్తుతం 18,902 మందికి మాత్రమే పథకం వర్తిస్తోంది. ప్రభుత్వం 18 నిబంధనలు తీసుకొచ్చింది. ఈ నిబంధనలతో ఎక్కువ మందికి అవకాశం దక్కలేదు. యువతకు అవకాశాలు లేకపోవడంతో ఎక్కువ మంది ఆటో నడుపుకుంటున్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధనలతో ఎక్కువ మంది కొన్ని కారణాలతో పథకానికి దూరమయ్యారు. అందులో1 విద్యుత్ బిల్లులు 300 యూనిట్లకు తక్కువగా ఉండాలి. 2 మూడు ఎకరాలు సాగు భూమి కలిగి ఉండకూడదు. 3 మున్సిపల్ ప్రాంతాల్లో 1000 చదరపు అడుగుల కంటే ఎక్కువ ఇంటి స్థలం ఉండకూడదు. ఆటోలకు రుణం పెండింగ్లో ఉండకూడదు ఈ నిబంధనలతో ఎక్కువ మంది ఈ పథకానికి దూరమయ్యారని తెలుస్తోంది. ప్రభుత్వం గతం కంటే రూ. 5 వేలు అదనంగా పెంచినా ఆటో డ్రైవర్ల వద్ద నుంచి ఏదో రూపంలో మళ్లీ ప్రభుత్వం తీసుకునేలా చూడకూడదని వారు కోరుతున్నారు.

ఉచిత బస్సుతో మరిన్ని ఇబ్బందులు..!

రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టింది. పట్టణ ప్రాంతాల్లో ఆటోలు ఉపయోగం బాగానే ఉన్నా , గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ మంది ఉచిత బస్సును ఉపయోగించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆటో కార్మికులకు బాడుగులు ఉండడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన ధరలు, పెట్రోల్, డీజిల్తో ఆటో రంగం తీవ్రంగా నష్టపోతోంది. రాష్ట్ర వ్యాపితంగా కార్మికుల నుంచి నిరసన వ్యక్తం కావడంతో ప్రభుత్వం ఆదనంగా ఐదువేలు పెంచి, కార్మికులకు అందజేస్తుంది.

నిబంధనలు లేకుండా ఇవ్వాలి
ఆటో కార్మిక సంఘం

రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా రూ.15 వేలు పెంచడం మంచిదైనా, 18 నిబంధనలు పెట్టడంతో ఎక్కువ మందికార్మికులు ఈ పథకానికి దూరమయ్యారని, ఆటో కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు సురేష్కుమార్, రాజా అన్నారు. ఈ విషయమై కార్మికులు ఆనేక సార్లు ఆందోళనలు నిర్వహించినా ప్రభుత్వం స్పందించలేదన్నారు. కార్మికులు అప్పులుచేసి, ఇఎంఐ ద్వార ఆటోలు కొనుగోలు చేసుకుంటున్నారని, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి లేకపోవడంతో ఎక్కువ మంది ఆటో డ్రైవర్లగా వస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టకొని నిబంధనలు లేకుండా ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులివ్వాలి

మాట్లాడుతున్న సిఐటియు
జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్కుమార్

ప్రజాశక్తి-నెల్లూరు :బీడీ కార్మికులందరికి ప్రభుత్వం వెంటనే గుర్తింపు కార్డులు అందజేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్కుమార్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో జిల్లా బీడీ వర్కర్స్ యూనియన్ రెండో మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్కుమార్ పాల్గొని మాట్లాడుతూ బీడీ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇచ్చి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. 1000 బీడీలు చుడితే రూ.500 లు ఇవ్వాలని, ఈఎస్ఐ హాస్పిటల్ లో డాక్టర్ అందుబాటులో ఉండాలని, ప్రతి బీడీ కార్మికుడికి రూ. 3 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీ కార్మికుల పిల్లలకు ప్రభుత్వం స్కాలర్షిప్ అందజేయాలన్నారు. శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ బీడీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం సుధాకర్ మాట్లాడుతూ బీడీలు చుట్టి చుట్టి చూపు కోల్పోయిన కార్మికులకు పరీక్షలు నిర్వహిం చి కంటి అద్దములు ఉచితంగా ఇవ్వాలన్నారు.

ముగిసిన మహాసభ

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం 9 మందితో జిల్లా కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా ఎస్డి రవూఫ్, షేక్ షబ్బీర్ లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు రూరల్ ఉపాధ్యక్షులు షేక్ శంషాద్ చాంద్ బాషా వాణి తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష, కార్యదర్శులు రవూస్, షబ్బీర్

ఉపాధ్యాయులకు అభినందనలు

ఉపాధ్యాయులను అభినందిస్తున్న
కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-నెల్లూరు :ఉపాధ్యాయ వత్తి ఉన్నతమైనదని, మెగా డిఎస్సి- 2025లో ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికైన వారందరూ నిబద్ధతతో పనిచేసి విద్యార్థులకు విద్యాబోధన చేసి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మెగా డిఎస్సి-2025లో ఉద్యోగాలు సాధించిన బీసీ స్టడీ సర్కిల్ విద్యార్థులను ఆయన అభి నందించారు. బుధవారం కలెక్టరు చాంబర్లో మెగా డిఎస్సిలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామక పత్రాలను, మెమొంటోలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్లో ప్రభుత్వం అందించిన కోచింగ్ ను సద్వినియోగం చేసుకొని మంచి మార్కులతో ఉపాధ్యాయ కొలువులు సాధించిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా బీసీ సంక్షేమశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, స్టడీ సర్కిల్ కోఆర్డినేటర్ వంశీకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫాగింగ్ చేస్తున్న దృశ్యం

దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : వలేటివారిపాలెం పంచాయతీలో గత మూడు రోజులుగా దోమల నివారణా చర్యలు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు పారిశుధ్య పడకేసింది. దీంతో సీజనల్ జ్వరాలు ప్రారంభమయ్యాయి. దీనిని దష్టిలో పెట్టుకొని వైరల్ జ్వరాలు విజంబించకముందే సర్పంచ్ సాధు శ్రీలత దోమల నివారణా చర్యలు చేపట్టారు. బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ, వడ్డెపాలెం, బండివారిపాలెం, గాంధీనగర్, మంగళపాలెం చిన్నపాలెం పెద్దబకారు, జెండాజెట్టువీయుల్లో దోమల నివారణకు సాగంగ్ చేయించారు.

వృద్ధులకు చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కందుకూరు లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో కందుకూరు ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో బుధవారం వృద్ధులకు సంబంధిత చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలు, పింఛన్లు, ఆరోగ్య సమస్యల పట్ల అవగాహనా కల్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్ లలో, స్వచ్ఛంద సంస్థల సహకారం తో కమ్యూనిటీ పోలీసింగ్ కమిటీ ల ఏర్పాటు గురించి, తల్లిదండ్రులు పై బిడ్డల దాడులు, నిరాధారణ వంటి వాటికి సంబందించి ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పుల గురించి, వద్దుల మౌలిక సదుపాయాల గురించి తెలిపారు.న్యాయవాదులు బక్కమంతుల వెంకటేశ్వర్లు, సయ్యద్ ముష్టాక్ రహమాన్, చిమాట సింహాద్రి, చిమాట కోదండపాని ఉన్నారు.

నెల్లూరు : వృద్ధుల సంరక్షణను నిర్లక్ష్యం చేయడం చట్టరీత్యా నేరమని మైభారత్ జిల్లా యువజన అధికారి ఆకుల మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం, మైభారత్ నెల్లూరు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) సంయుక్త ఆధ్వర్యంలో బుజబుజనెల్లూరు శివారు ప్రాంతంలోని ఆస్థాన చిష్టియ వద్దుల ఆశ్రమం నందు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మై భారత్ నెల్లూరు యువజన అధికారి ఆకులు మహేందర్ రెడ్డి మాట్లాడారు.

కన్యకా పరమేశ్వరి ఆలయంలో పూజలు

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని పెద్ద బజారులో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం మహర్నవమి సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ గుంటూరు, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ కార్యనిర్వాహణాధికారి గ్రంధి మాధవి తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు వేద ఆశీర్వచనం అమ్మవారి శేష వస్త్రాన్ని అమలు చేశారు. ఆమె మాట్లాడుతూ మహర్నవమి పర్వదిన సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

ఘనంగా శరన్నవరాత్రులు

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలో పెద్ద బజారులో ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహ ఆధ్వర్యంలో ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం మహర్నవమి సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ధనలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

అంకమ్మతల్లి ఆలయంలో..

కందుకూరు గ్రామ దేవత అంకమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. మహర్నవమి రోజున శ్రీ అంకమ్మ తల్లి భక్తులకు మహిషాసుని మార్థిని రూపంలో దర్శనమిచ్చింది. ఆలయ అర్చకులు అమ్మవారికి ఉదయం పంచామతాభిషేకం నిర్వహించి అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించారు.

పలు చోట్ల పింఛన్లు పంపిణీ

కందుకూరులో..

ప్రజాశక్తి-కందుకూరు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రతి ఒక్కరికీ నమ్మకం కలిగిస్తుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని 21వ వార్డు పడమటి మంగళపాలెం ప్రాంతంలో బుధవారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, శాశ్వత అంగవైకల్యం కలిగిన లబ్ధిదారులకు ఎంఎల్ఎ స్వయంగా పింఛన్లు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు నాదెండ్ల మధు వార్డు నాయకులు గుమ్మా శివ, పాలెపు వెంకటేశ్వర్లు, గుర్రం చిన్న అల్లూరయ్య, గాదంశెట్టి మణి ,అద్దంకి సుబ్బారావు, పతకమూరి వరప్రసాద్, అద్దంకి మాల్యాద్రి, పాకాల మల్లికార్జున, పేర్నమిట్ట నాగేశ్వరావు, నాదెళ్ల శ్రీనివాసులు, నాదెళ్ల మనోజ్ కుమార్, దండు సురేంద్ర, పేర్నమిట్ట సురేష్, అన్నవరపు కళ్యాణ్, బల్లిపల్లి మాలాద్రి, చల్లా మురళీ కష్ణ, ముక్కాల మహేష్, నాదెళ్ళ కోటేశ్వరరావు, నాగసూరి ఫణికుమార్, నాగసూరి స్వాములు ఉన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు, నూకవరం, శాఖవరం గ్రామాల్లో బుధవారం సచివాలయ సిబ్బందితో కలిసి ఎంపీడీఓ శంకర్రావు లబ్దిదారులకు ఎన్టీఆర్ బరోసా పంచన్ల పంపిణీ చేశారు.

నెల్లూరు కార్పొరేషన్ : ప్రతినెలా ఒకటో తేదీన పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎన్టిఆర్ భరోసా సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నగర కమీషనర్ నందన్ తో కలిసి పంపిణీ చేశారు. నెల్లూరు నగరంలోని మూలాపేట ఈఎస్ఆర్ఎం స్కూల్ సమీపంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు లో సామాజిక పింఛన్లు బుధవారం ఉదయాన్నే సచివాలయం అధికారులు ఇంటింటికి తిరిగి పింఛన్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సచివాలయం అధికారులు పింఛను లబ్ధిదారుల ఇళ్లకు చేరుకొని పింఛన్లు పంపిణీ పూర్తి చేశారు గ్రామస్థాయి నాయకులు మేకపోతులు రాఘవయ్య మాలకొండయ్య జొన్నలగడ్డ రమణమ్మ సర్పంచ్ శంకర్ కార్యదర్శి నరేష్ వెల్ఫేర్ అసిస్టెంట్ గాయత్రి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామాలలో బుధవారం శరవేగంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగిం ది. మండల కేంద్ర గ్రామమైన తోట పల్లిగూడూరులో టీడీపీ మండల కార్యదర్శి మన్నెం జితేంద్ర గౌడ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నెం మధుసూదన్ గౌడ్, అలాగే కోవెర పాలెం గ్రామంలో టీడీపీ నేత ము త్యాలు శ్రీనివాసులు తదితరులు లబ్ధిదారులకు పెన్షన్లను అందజే శారు.

విజయ దశమి శుభాకాంక్షలు : ఆనం

ప్రజాశక్తి-నెల్లూరు : చెడుపై మంచి గెలుస్తుందనేందుకు నిదర్శనం విజయదశమి అని జిల్లా ఇన్చార్జి మంత్రి ఎన్ఎండి ఫరూక్ , దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టరు పొంగూరు నారాయణ పేర్కొన్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలందరికీ వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం సకల విజయాలు కలగాలని ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ ,జాయింట్ కలెక్టర్ హిమాన్షు శుక్ల , మొగిలి వెంకటేశ్వర్లు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఓర్పు, సహనం, నిజాయితీతో జీవిస్తే ఎప్పటికైనా విజయం వరిస్తుందని విజయదశమి పండుగ అంతరార్థమని, ప్రజలందరూ విజయదశమి స్ఫూర్తితో తమ లక్ష్యాల సాధనకు కషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి-కందుకూరు : చెడుపై మంచి విజయానికి ప్రతీకగా విజయ దశమి పర్వదినం సందర్భంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గ ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.దసరా పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక, సత్యం, ధర్మం మాత్రమే నిలుస్తాయని ఈ పండుగ మనకు గుర్తు చేస్తుందన్నారు. ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. కందుకూరు వైసిపి ఇన్ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, విజయాలు నిండాలని ఆయన పేర్కొన్నారు.

నెల్లూరు అర్బన్ : ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్రెడ్డి పేర్కొన్నారు. ఆయన ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఎంఎల్సి పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయవానికి ప్రతీక విజయ దశమి అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

డ్వాక్రా రుణాల మంజూరు వేగవంతం : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు :

పట్టణంలో చిన్న వ్యాపారులు,పేద మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం డ్వాక్రా రుణాల మంజూరు వేగవంతం చేయాలని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మహిళకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏర్పాటుచేసిన డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలను చిరు వ్యాపారులకు త్వరగా అందించడం అత్యంత ముఖ్యమని ఎంఎల్ఎ పేర్కొన్నారు. కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో బుధవారం జరిగిన లోక కళ్యాణ్ మేళాలో పాల్గొని డ్వాక్రా రుణాలు అందించే మెప్మా సిబ్బందికి ట్యాబ్ లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, రుణాల మంజూరీలో డిజిటల్ టెక్నాలజీని వినియోగించడం ద్వారా వ్యవహారాలు మరింత సులభమవుతాయని, తద్వారా పేద మహిళలు, చిన్న వ్యాపారులు తక్షణమే లబ్ధి పొందగలరని సూచించారు. మున్సిపల్ కమిషనర్ కే అనూష, ఉప్మా అధికారులు సంపత్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కల్లూరి శైలజ ఉన్నారు.

మున్సిపల్ కార్మికులకు కిట్లు పంపిణీ

మాట్లాడుతున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినెల మూడో శని వారం ప్రత్యేకంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పేరుతో రాష్ట్రంలో ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. కందుకూరు పట్టణంలోని రైతు బజార్ వద్ద ఈరోజు ఉదయం స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులతో రూ.13.28 లక్షల వ్యయంతో నిర్మించిన అధునాతన టాయిలెట్లను ఎంఎల్ఎ ప్రారంభిం చారు. అభివృద్ధిలో కందుకూరు పట్టణంలో రోడ్ల వెడల్పులో షాపులు కోల్పోయిన చిన్న చిన్న వ్యాపారస్తులకు అతి త్వరలో పట్టణంలో స్మార్ట్ బజార్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంఎల్ఎ తెలిపారు. పురపాలక సంఘంలో పనిచేసిన పారిశుద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా శానిటైజేషన్ కిట్లు పంపిణీ చేశారు.మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి ఈ గణపతి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయ కులు ఉప్పుటూరి శ్రీనివాసరావు చదలవాడ కొండయ్య, గోచిపాతల మోషే, వడ్డెళ్ళ రవిచంద్ర, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, రాయపాటి శ్రీనివాసరావు, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, గడ్డం మాలకొండయ్య, పొడపాటి నాగేశ్వరరావు, సయ్యద్ అహ్మద్ భాషా, ఖాదర్ బాషా జియావుద్దీన్, కొత్తూరు వెంకట సుధాకర్, మధిర మధు, చుండూరి శ్రీనివాసులు ఉన్నారు.

సిపిఎం నిరసన

నిరసన తెలుపుతున్న
సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :ఆధిపత్య ధోరణిని అవలంభిస్తున్న అమెరికా అధ్యక్షు లు డ్రోనాల్డ్ ట్రంప్ అడుగులకు భారత ప్రధాని నరేంద్ర మోడీ మడుగులు ఒత్తుతున్నారని సిపిఎం మండల కా ర్యదర్శి ఈపూరు లక్ష్మయ్య విమర్శించారు. ఇస్కపాలెం సిపిఎం శాఖ కార్యదర్శి బండి శౌరి ఆధ్వర్యంలో బుధవారం అమెరికా విధిస్తున్న టారిఫ్లపై మోడీ ప్రభుత్వం నోరుమెదపకపోవడాన్ని నిరసిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లా డారు. ఈ ఏడాది ఏప్రిల్లో అమెరికా అధ్యక్షుడు డో నాల్డ్ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం భారతదేశంతో స హా ప్రపంచ దేశాలన్నిటిపై తీవ్ర ప్రభావం చూ పిందన్నా రు. ఇది దేశ వ్యవసాయ రంగాన్ని ధ్వంసం చేస్తోందని, ము ఖ్యంగా శ్రామికోత్పత్తిని దెబ్బతీస్తుం దని లక్ష్మయ్య ఆందోళన వ్యక్తం చేశారు. టారిఫ్ల ప్రభావంతో రాష్ట్రంలో ఆక్వా, టె క్స్టైల్, గార్మెంట్, పట్టు వంటి రంగాలు తీవ్రంగా దెబ్బ తింటాయని, తద్వారా ఉద్యోగులు, కార్మికు లు, రైతులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. మండల కమిటీ సభ్యులు మో చర్ల రాధ య్య, ఇనమాల కొండయ్య, బొచ్చు వెంకట సు బ్బయ్య, జానకి రామయ్య, పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

ప్రజాశక్తి -గుడ్లూరు రూరల్ :మండలంలోని నాయుడుపాలెం పంచాయతీలోనీ గ్రామ సచివాలయం పరిధిలోని నాయు డుపాలెంలో ఉలవపాడు ప్రాజెక్ట్, సిడిపిఓ మాధవి లత ఆదేశాల మేరకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ చిన్నపిల్లలకు .శిశువులకు పోషకాహారం అందిం చాలన్నారు. సూపర్వైజర్ కామేశ్వరి .డాక్టర్ మాలిని దేవి. సర్పంచ్ చాపల రమణయ్య. ఏలూరుపాడు సర్పంచ్. స్వర్ణ చెన్నమ్మ. కొండయ్య.ఎ.కోటయ్య వైద్య సిబ్బంది. అంగన్వాడి కార్యకర్తలు జీ. సుమతి. బి .హైమావతి. సుజాత ఉన్నారు.

గుడ్లూరులో..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :తోటపల్లిగూడూరు మండలంలోని అంగన్వాడీ కేంద్రాల లో మహిళా అభివద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆ ధ్వర్యాన బుధవారం పోషక మహా కార్యక్రమాలు జరి గాయి. ఈ మేరకు తోటపల్లిగూడూరు అంగన్వాడీ కేం ద్రంలో ఐసీడిఎస్ సూపర్వైజర్ పి. రంగమ్మ పోషన్ మ హా ద్వారా అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు, గర్భిణీ స్త్రీల కూ అందజేసే పోషకాహారం గురించి వివరించారు.ఎం ఎల్హెచ్పి శిరీష, ఏఎన్ఎం రమ, అంగన్వాడీ టీచర్లు రాజే శ్వరి, భాగ్యలక్ష్మి, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

'జిఎస్టి 2.0' పై అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మండలంలోని మండలం పేడూరు గ్రామంలో బు ధ వారం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై రైతులకు అవ గాహన కార్యక్రమం జరిగింది. మండల వ్యవసాయ శా ఖ అధికారి వివి శిరీష రాణి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. గ్రామ వ్యవసాయ సహాయకు లు సుమంత్, దీపక్, నవీన్ పాల్గొన్నారు.

తోటపల్లి గూడూరులో..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ తగ్గించడం వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఏఓ శేషారెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన వలేటివారిపాలెంలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఏఓ శేషారెడ్డి మాట్లా డారు. ఎంపీడీఓ శంకర్రావు, సొసైటీ అధ్యక్షులు గుత్తా మహేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షులు వలేటి నరసింహం. నాయకులు శనివారపు మాల్యాది మార్తాల సుబ్బారెడ్డి, గుత్తా కొండయ్య, వలేటి మధుసూదన్ రావు, లింగాలదెన్నె వెంకటేశ్వర్లు ఉన్నారు.

వలేటివారిపాలెంలో..

ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోండి

ప్రజాశక్తి-బిట్రగుంట: సబ్సిడీతో వచ్చే బోట్లను మత్స్యకారులు తీసుకుని ఆర్థికంగా ఎదిగే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి అన్నారు. బోగోలు మండలం, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ లో మత్స్యకారులతో జరిగిన సమావేశంలో రాష్ట్ర మత్స్య, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, రాష్ట్ర ఫిషరీస్ సెక్రటరీ రాం శంకర్ నాయక్‌లతో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సముద్రాన్ని నమ్ముకొని రోజూ ప్రాణాలు పణంగా పెట్టి జీవనం సాగిస్తున్న మత్స్యకార సోదరుల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 60 శాతం సబ్సిడీ ఇస్తున్నట్టే మత్స్యకారులకు కూడా అదే విధంగా ప్రయోజనం వచ్చేలా ముఖ్యమంత్రి ఒప్పించి, కేంద్రానికి ప్రతిపాదనలు పంపించడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. మీరు లైసెన్సులు సక్రమంగా పొందితే ప్రభుత్వ పథకాలన్నీ మీకు అందుతాయన్నారు. సంఘాలుగా ఏర్పడి ముందుకు వస్తే సబ్సిడీలు, రుణ సౌకర్యాలు సులభంగా లభిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో వచ్చిన ఈ హార్బర్లో చిన్న జెట్టీలు ఏర్పాటు చేసి మత్స్యకారులు వలసలు వెళ్ళిన అవసరం లేకుండా ఇక్కడే ఉపాధి పొందే అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మీ సమస్యలను పరిష్కరించడంలో నేను ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. మీ కష్టాలను మీ పిల్లలు ఎదుర్కోకుండా చేయడమే మా సంకల్పమన్నారు. కార్యక్రమంలో మత్స్య శాఖ, వ్యవసాయ శాఖ, మెరైన్ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మత్స్యకారులు, మత్స్యకార కాపులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ

పలు ఆలయాల్లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: పట్టణంలో పలు అమ్మవారి ఆలయాలలో ఘనంగా దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో బుధవారం మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తిరునాళ్ల తిప్ప కాశీనాయన ఆశ్రమంలో జరుగుతున్న వేడుకల్లో భాగంగా బుధవారం అన్నపూర్ణాదేవి భద్రకాళి అలంకారాలలో భక్తులకు దర్శనమిచ్చారు. భద్రకాళి అలంకారంలో అమ్మవారిని దర్శించుకునేందుకు పట్టణం తోలి గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని పొనుగోడు అంగన్‌వాడీ సెంటర్లో పోషణ్ మా కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి పి సునీల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమ సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ... గర్భిణులు పౌష్టికాహారాన్ని తీసుకుని ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని అందులో భాగంగానే పోషణ్ మా మాసోత్సవాలను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య విద్యా తదితర విషయాలపై అవగాహనను పెంచుకోవాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలిపారు. అనంతరం గర్భిణులకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జి కస్తూరి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం. వసంత, ఎన్. వజ్రమ్మ, ఎం. కామాక్షమ్మ, జి.మహేశ్వరి, ఎస్.కె హసీనా పాల్గొన్నారు.

ముగిసిన క్రీడాకారుల శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు ఎస్ఆర్ జె డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాల్గొన్న 14 మంది క్రీడాకారులకు జిల్లాస్థాయిలో వారం రోజుల పాటు నిర్వహించిన శిక్షణ బుధవారంతో ముగిసింది. ఈ నెల 20, 21 తేదీల్లో ఆత్మకూరులో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో పాల్గొన్న ఎస్ఆర్ జె డిగ్రీ కళాశాల నుండి సుధీర్, కార్తీక్, హనీఫ్, దేవదత్త, రోహిత్, జెనాస్ కళాశాల నుండి ఏకనాథ్, హర్షవర్ధన్, వీఎస్ యు కళాశాల నెల్లూరు నుండి సంజీవరెడ్, వీఎస్ యు కావలి నుండి హరిబాబు, ఎంఎస్ఆర్ కావలి కళాశాల నుండి సతీష్, కెడిఎంఎస్ నుండి షాకీర్, శ్రీసాయి కళాశాల నుండి చిరంజీవి, జెబి కావలి కళాశాల నుండి భానుప్రకాష్, శ్రీ చైతన్య కళాశాల కావలి నుండి నవదీప్ లను శిక్షణకు ఎంపిక చేసి వారికి 25నుండి అక్టోబర్ 1వ తేదీ వరకు శిక్షణిచ్చారు. ఈ క్యాంపునకు ఇన్‌ఛార్జి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రామిశెట్టి కృష్ణమూర్తి కోచ్ గా వ్యవహరించారు. శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న వీఎస్ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరి వెంకటేశ్వర్లు, క్యాంపు ఇన్‌ఛార్జి సిరిమామిళ్ల వెంకటేశ్వర్లు క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. క్రీడాకారులు క్రమశిక్షణతో, క్రమం తప్పని శిక్షణతో ఉన్నత క్రీడాకారులుగా తయారవుతారన్నారు. ఈ వారం రోజులూ క్రీడాకారుల కోసం ఉత్సాహంగా శిక్షణను పూర్తి చేసుకున్నారన్నారు. ఈ శిక్షణలో పిఈటీలు వచ్చి తిరుపతయ్య, భీమతేటి రమణయ్య, ముని సహకరించినట్లు తెలిపారు.

క్రీడాకారులతో అధికారులు

పిల్లలు భయ భక్తులతో పెరగాలి

ప్రజాశక్తి-బిట్రగుంట: పిల్లలు చిన్నతనం నుండి భయభక్తులతో నడవాలని హోరేబు చర్చ్ పాస్టర్ రెవరెండ్ డానియేల్ బాబు పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఉన్న ప్రార్థన మందిరంలో సెప్టెంబర్ 29, అక్టోబర్ 1 వరకు పిల్లలకు విరామ బైబిల్ పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. బైబిల్లోని కథలను పాస్టర్ అమ్మ సంతోషమ్మ, డానియేలు బాబు సిస్టర్ లు వారి పిల్లలు పాటలను కథలను నేర్పించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. విశ్వనాథరావుపేట హోరేబు చర్చి నుండి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ కాపరులు ఇమ్మానియేలు, నాగేశ్వరరావు, ప్రభాకర్, జకరయ్య, రవీంద్ర బాబు, శ్రీకాంత్, పాల్, కమలాకర్, డెన్నిస్, సిస్టర్స్ చిట్టెమ్మ, జానమ్మ, బ్యూలా, రాహేలు, హెప్సీబా, ప్రశాంతి, ప్రభావతి, రూతు, సంగీత, సునీత, పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది నిరసన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ విలేజ్, వార్డ్ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జెఏసి పిలుపుమేరకు, బుధవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో, మండల పరిధిలోని సచివాలయ సిబ్బంది అందరూ కలిసి కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులైన ప్రకాష్ బాబు విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో వాలంటీర్ గా పని చేస్తున్నప్పుడు వారి విధులైన ఇంటింటి సర్వే నుండి ముఖ్య విముక్తి కలిగించాలన్నారు. ఆ వాలంటీర్ లేకపోవడంతో ఆ విధులను మా పైకి మోపడం సబబు కాదని, నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, ఆవేదనను వెలిబుచ్చారు.

బ్లడ్ డోనేషన్ డే కార్యక్రమం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు జిల్లా హాస్పిటల్ బ్లడ్ సెంటర్ లో నేషనల్ వలంటరీ బ్లడ్ డోనేషన్ డే సందర్భంగా బుధవారం జిల్లా ఆసుపత్రి నుండి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలిని జిల్లా హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ శేషారత్నం ప్రారంభించారు. డాక్టర్ శేషారత్నం మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానం తో సమానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని. ఆరోగ్య వంతమైన ప్రతి ఒక్కరూ ఏడాదికి మూడు సార్లు రక్తదానం చేయవచ్చని తెలిపారు. ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించి రక్తదానం చేయడంతో పాటు రక్తదానాన్ని ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో వలంటీర్ ఛాన్స్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ శివకృష్ణ, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది స్టాఫ్ నర్స్ మహేష్, ఉషా, రామయ్య, రవీంద్ర, రవి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పేదలకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కలిగిరి: మండలంలోని వెలగపాడు గ్రామంలో స్వర్ణ వందనం కుమారుడు స్వర్ణ డేవిడ్ 50 వ పుట్టినరోజు వేడుకలను ఆయన స్వగ్రామంలోని చర్చి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుట్టినరోజు వేడుకలను స్వగ్రామమైన చర్చిలో ఘనంగా జరుపుకుంటూ నిరు పేదలకు దుస్తులు, అన్నదానం ఏర్పాటు చేయడం చాలా ఆనందకరమైన విషయం అని ఆయన అన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న దాత

వ్యవసాయరంగ వస్తువులపై జిఎస్‌టి తగ్గింపుపై అవగాహన

ఆత్మకూరులో

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

జీఎస్టీ తగ్గింపు వల్ల రైతులకు ఖర్చులు తగ్గుతాయని తహశీల్దార్ పద్మజా కుమారి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో వ్యవసాయ రంగ వస్తువులపై ట్రాక్టర్లు, ట్రాక్టర్ విడిభాగాలు , హార్వెస్టర్లు డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు డాక్టర్ పనిముట్లు బయో పెస్టిసైడ్స్ , డ్రోన్లపై జీఎస్టీ తగ్గింపు పై రైతులకు అవగాహన, ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహశీల్దార్ పి.పద్మజా కుమారి. హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల రైతులకు ఖర్చులు తగ్గుతాయని, ప్రకృతి వ్యవసాయ యాంత్రికరణ వల్ల నికరాదాయం పెరుగుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ అధికారి కె. కిషోర్ బాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అన్ని వస్తువులపై జిఎస్‌టిపై 5 శాతానికి తగ్గించిందని తెలిపారు. టిడిపి రూరల్ అధ్యక్షులు సుంకర పెంచలయ్య చౌదరి మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ ని తగ్గించడం గొప్ప వరమని రాష్ట్ర ప్రగతికి అభ్యున్నతిని ఇది దోహద పడుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఉద్యాన అధికారి సిహెచ్ రాజశేఖర్ ఎంపిఇఒలు రేణుక, ఖాజా నవాజ్ , రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి

మండల కేంద్రమైన జలదంకిలో బుధవారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా రైతులు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. తగ్గిన జీఎస్టీ తో వ్యవసాయ రంగంలో రైతులకు పెట్టుబడులు తగ్గి ఆదాయం పెంపొందుతుందని మండల వ్యవసాయ అధికారిని ఎం శ్రీ వాణి తెలి పారు. కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపుతో ప్రతి ఒక్కరికీ ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండా రెడ్డి, ఎఇఒ ఎన్ శిల్పకళా, వివిఎ కీర్తన, ప్రియ, ట్రాక్టర్ డ్రైవర్లు, రైతులు పాల్గొన్నారు.

వింజమూరులో

ప్రజాశక్తి-వింజమూరు

ప్రగతి పథంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం నడుస్తుందని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. బుధవారం వింజమూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ టాక్టర్ ర్యాలీలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ పాల్గొన్నారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్లోని జిఎం హోమ్ నీడ్స్, మెడికల్ షాపుల వద్దకు వెళ్లి షాపు యజమానులతో మాట్లాడారు. సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ వల్ల ప్రజలకు కలిగే ప్రయోజనాలను వారి ద్వారా మీడియాకు వివరించారు. అనంతరం టాక్టర్ పై విక్టరీ చూపుతో ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్, సర్పంచ్ నల్లగొండ సుజన, సీనియర్ నాయకులు గణపం సుదర్శన్ రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వ్యకాస జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు కొడవలూరు మండలం, యల్లాయపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా జరుగుతుందని తెలిపారు. అదేరోజు సాయంత్రం నాలుగు గంటలకు వ్యవసాయ కూలీల ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుందని, సభకు ముఖ్య అతిథులుగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వి వెంకటేశ్వర్లు హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అలాగే జిల్లాలో ఉపాధి హామీని పటిష్టంగా అమలు చేయాలని చర్చించనున్నారని ఈ మహాసభకు వేదలందరూ హాజరై మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పి వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు, నిషార్ టి.పెంచలరావు, పుట్టుపోయిన చిన్నయ్య, రాము, పోలీ పోగు పెంచలయ్య పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ముత్తుకూరు

ఈనెల 5వ తేదీన జిల్లా పరిధిలోని యల్లాయపాలెం గ్రామంలో జరగనున్న 20వ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మహాసభను కార్మికులందరూ విజయవంతం చేసే విధంగా పెద్ద ఎత్తున తరలి రావాలని ఆ సంఘం మండల కార్యదర్శి నక్క శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మండల కేంద్రం శ్రామిక భవనం నందు విలేకరులతో మాట్లాడారు. ముత్తుకూరు మండలంలో పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాధయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు దుంపలు ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

'వాక్ ఫర్ బ్లడ్ ' కార్యక్రమం

ప్రజాశక్తి-కావలి: రక్తదానం ప్రాణాలను కాపాడడం అనే ఒక పవిత్రకార్యమని కావలి సబ్ డివిజన్ పోలీసు అధికారి పి. శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యం లో రక్తదానాన్ని ప్రోత్సాహం చే పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో రక్తం కోసం నడక (వాక్ ఫర్ బ్లడ్) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కావలి పట్టణంలోని స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లా డుతూ, భారతదేశంలో “ రక్తమార్పిడి చికిత్స పిత” గా గుర్తించబడిన డాక్టర్ జయ గోపాల్ జోలీ జన్మ దినాన్ని “ జాతీయ రక్తదాన దినోత్సవం “ గా 1975 వ సంవత్సరం నుండి నిర్వహించుకుంటున్నామని అన్నారు. రెడ్ క్రాస్ పతాకాన్ని ఊపి, డిఎస్‌పి శ్రీధర్ 'రక్తం కోసం నడక ' కార్యక్రమం ప్రారంభించారు. ర్యాలీ రెడ్ క్రాస్ భవనం చేరిన పిదప డాక్టర్ జయ గోపాల్ జోలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డాక్టర్ ఏ. నళినిపద్మ, డాక్టర్ పామూరు శ్రీధర్, డాక్టర్ కె. మాధవరెడ్డి రక్తదాతలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ఆరికట్ల మధుసూదనరావు, బెజవాడ ప్రసన్నకుమార్, వెంకటేశ్వర్లు, కలికి శ్రీహరి రెడ్డి, మద్దుల నరసింహారావు, గాదిరెడ్డి హరనాథ్, డాక్టర్లు శ్రీ రాం మనోహర్ బాబు, సతీష్, శివప్రసాద్, విజయభాస్కర్, హాలిమౌలాలి, జెవివి తోట వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి.

ప్రజాశక్తి-బిట్రగుంట: ఆదాని కంపెనీ స్మార్ట్ మీటర్లను ప్రజలు వ్యతిరేకించాలని బోగోలు మండల సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం స్మార్ట్ మీటర్ల పోరుబాటపై విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మల వెంకయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రమేయం లేకుండా ఆదాని స్మార్ట్ మీటర్లను బిగించేందుకు వస్తున్నారన్నారు. ఎవరు కూడా స్మార్ట్ మీటర్లు బిగించనీకుండా చూడాలని తెలిపారు. వామపక్షాల ఆధ్వర్యంలో స్మార్ట్ మీటర్ల పై పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బోగోలు పెద్ద బజారు, ఇబ్రహీంపేట చిన్న బజార్ ఉన్న దుకాణదారులు వద్దకు మీటర్లు మారుస్తామంటూ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు వస్తున్నారన్నారు. దుకాణదారులు జాగ్రత్తగా ఉండాలని, స్మార్ట్ మీటర్ను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, సిఐటియు ఉపాధ్యక్షులు, ఎస్.కె అన్వర్‌బాషా, సిఐటియు మండల కన్వీనర్ బాదుల్లా, నూరుద్దీన్, అహ్మద్ బాషా, కదనూతల శాఖ కార్యదర్శి పొట్లూరి శ్రీనివాసులు, విశ్వనాథరావుపేట కార్యదర్శి ఎన్, రామయ్య, భవన నిర్మాణ కార్యదర్శి సీనయ్య, సిపిఎం నాయకులు భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

బిసి కులాలు ఆర్థికంగా వెనుకంజ

ప్రజాశక్తి-కావలి: దేశవ్యాప్తంగా 4300 లకు పైగా వివిధ వెనుకబడిన కులాల వారు ఆర్థిక, సామాజిక, రాజకీయంగా వెనుకబడుతనాన్ని ఎదుర్కొంటున్నారని జిల్లా కార్యదర్శి అరిగెల నాగేంద్ర సాయి పేర్కొన్నారు. బుధ వారం స్థానిక సిపిఐ కార్యాలయంలో అయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన కులాల జనాభాకు తగ్గటు చట్టసభల్లో,స్థానిక సంస్థల్లో తగిన ప్రాధాన్యత లేదన్నారు. వెనుకబడిన కులాల పోరాట ఫలితంగా బీహార్, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాలలో ఇప్పటికే కుల గణన రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించాయన్నారు. కార్యక్రమానికి సిపిఐ కార్యవర్గసభ్యులు పోకూరి మాలకొండయ్య, సిపిఐ కావలి నియోజక వర్గ సహాయ కార్యదర్శి దమ్ము దుర్గాబాబు, సిపిఐనాయకులు చేవూరుకొండయ్య, మల్లె అంకయ్య, ఏ.ఆదినారాయణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

హామీ నెరవేర్చారు..

ప్రజాశక్తి-కోవూరు: మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టగానే నెరవేర్చిన చంద్రబాబు నాయుడు మాట నిలబెట్టుకున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు.కోవూరు నియోజకవర్గంలో డీఎస్సీ నియామకాల ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 66 మందిని టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్‌తో కలిసి ఘనంగా సన్మానిం చారు. ఈ సన్మాన కార్యక్రమం కోవూరు ఐసిడిఎస్ కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 15,941 మంది ఉపాధ్యాయులుగా ఎంపికైతే, కోవూరు నియోజకవర్గం నుంచి 66 మంది కొత్తగా ఉద్యోగాలు పొందారని తెలిపారు.కేవలం 150 రోజుల్లోనే డీఎస్సీ ఎంపిక ప్రక్రియ పూర్తయ్యేలా చొరవ చూపిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను అభినందించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించిన చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

పలుచోట్ల పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు పంచాయితీ లోని పాత హరిజన వాడలో నివసిస్తున్న కుందుర్తి బాలరాజు వృద్ధు ఆగస్టులో మరణించగా ప్రభుత్వం ఇచ్చి స్పాజ్ పెన్షన్ను భార్య కుందుర్తి తిరుపతమ్మ కు అక్టోబర్ ఒకటిన మాజీ బోగోలు పంచాయతీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు థామస్ పాట్రిక్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దేవరాల తిరుపతి, బుర్రి వెంకట్రావు, మెతుకు వెంకట సీసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఉదయమే లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్లి పంపిణీ చేశారు. నందవరం ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ వృద్ధురాలికి పింఛన్ ను అందజేశారు.

పింఛను పంపిణీ చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-కోవూరు: కోవూరు గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నెంబర్ 135 లో సచివాలయం సిబ్బంది తో కలిసి దొమ్మర పాలెం,సాయిబాబా మందిరం వీధుల్లో పెన్షన్లను ప్రజలకు అందించారు. కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి నాటకరాణి వెంకట్,సెక్షన్ ఇన్‌ఛార్జిలు మన్నేపల్లి బాబు, మన్నేపల్లి శంకర్, మన్నేపల్లి రమేష్, మన్నేపల్లి రాజేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో అధికార పార్టీ నాయకులు ఎన్ టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఆత్మకూరు పట్టణం 17 వ వార్డులో మున్సిపల్ కమిషనర్ గంగ ప్రసాద్ తో కలిసి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ పంపిణీ చేశారు. అదే విధంగా పలుచోట్ల టిడిపి నాయకులు పంపిణీ చేశారు.

ప్రజాశక్తి - ఉదయగిరి: మండలంలోని కొండాయపాలెం పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న సర్పంచ్ రెవెన్యూ సచి వాలయ సిబ్బంది పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

అంతర్జాతీయ వృద్ధులదినోత్సవం

ప్రజాశక్తి-కావలి: శ్రీనివాస కళ్యాణ మండపం కావలిలో ఎల్డర్స్ క్లబ్ కావలి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి వృద్ధుల, దినోత్సవం సం దర్భంగా రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు, విశ్రాంత లెక్చరర్, సామాజిక సేవా తత్పరులు ఎంవీఎస్ ప్రసాద్ రావుని దుశ్శాలువ పూల బొకే లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి లో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు, విశ్రాంత వసతిగృహ సంక్షేమాధికారి షేక్.బాషా, సేవా సంస్థల నిర్వాహకులు ఆత్మీయంగా పాల్గొని,ప్రసాద్ రావును ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు.

తిరుమలకు పాదయాత్ర

ప్రజాశక్తి-సంగం: గ్రామానికి చెందిన 70 మంది సంగం నుండి తిరుమలకు పాదయాత్ర చేపట్టారు.ముందుగా వారు గ్రామం లో గోవింద నామాలతో ఊరేగింపు నిర్వ హించి.. పాదయాత్రకు బయలుదేరారు.20 సం వత్స రాల నుండి ఈ పాదయాత్ర చేపడుతున్నామని పేర్కొన్నారు.

సెలూన్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి: పట్టణంలోని బాప్టిస్ట్ స్కూల్ ఎదురుగా నూతనంగాఏర్పాటు చేసిన హాండ్స్ అండ్ సిసర్స్ లగ్జరీ సెలూన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం పాల్గొని సెలూన్‌ను ప్రారంభించారు. . వ్యాపారాభివృద్ధి జరగాలని, కష్టమర్ల ఆదరా భిమానాలు పొందాలని తెలిపారు.

ఎంఎల్‌ఎను కలిసిన ఎస్‌ఇ

ప్రజాశక్తి-కావలి

జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఇ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కె.రాఘవేంద్రం మంగళవారం రాత్రి కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. కావలి నియోజక వర్గంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అంతరాయం లేని విద్యుత్ అందించేందుకు కృషి చేయాలని, ఆర్ డిఎస్ స్కీమ్ లో జరుగుతున్న పనులను పర్యవేక్షించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, SHAIK MULLA ASMA (Old Name), W/o SHAIK KHADAR NAWAZ, resident of D.No. 25-13-940, Umareddy Gunta, Near Vinayaka Swamy temple, Kondayapalem Gate, Nellore - 524 004, A.P. I have changed my name as **SHAIK ASMA** (New Name), W/o SHAIK KHADAR NAWAZ, Hereafter my name is known as **SHAIK ASMA** (New Name), W/o SHAIK KHADAR NAWAZ .

CHANGE OF NAME

I, SHAIK ZAMEER AHMED (Old name), Resident at D.No. 18-2-23, Besta Street, Pedda Bazar, Nellore-524001, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **SHAIK ZAMEER AHAMED** (New name) S/o. SHAIK YAKOOB.

పాస్ పోర్ట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, అనంతసాగరం మండలం, అనంతసాగరం గ్రామానికి చెందిన **ఇండ్ల రమణమ్మ, భర్త ఇండ్ల గురవయ్య** కు సంబంధించిన నెం.**T9004924** గల పాస్ పోర్ట్ జెరాక్స్ తీయించుకోవడానికి అనంతసాగరం బస్టాండ్ సెంటర్‌కు వస్తుండగా దారిలో పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

ఇట్లు
ఇండ్ల రమణమ్మ, భర్త ఇండ్ల గురవయ్య
అనంతసాగరం గ్రామం, అనంతసాగరం మండలం
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.
సెల్: **86396 07949**

మహారాజశ్రీ నెల్లూరు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
E.P.No. 1096/2019
O.S.No.60/2017

తోటరాజశేఖర్ .... DHr వాది
Vs
పాపకన్ను దయాకర్ రెడ్డి .... JDr ప్రతివాది

నోటీసు

To
పాపకన్ను దయాకర్ రెడ్డి,
S/o. జయచంద్రశేఖర్ రెడ్డి, ప్లాటు నెం.1, క్లబ్ ప్లాట్లు, ప్రశాంతినగర్, దర్గామిట్ట, నెల్లూరు.

పై తెలిపిన డిక్రీ హోల్డరు మీ తాలుకు E.P. షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేసి డిక్రీ బాకీని రాబట్టు కొనుటకు గాను పై E.P. ని దాఖలు చేసివున్నారు. సదరు E.P. నందు మీకు Order 21, Rules 64 మరియు 66 నోటీసు నిమిత్తము **తేది 09-10-2025** కి వాయిదా అయివున్నది. కావున ఆరోజు మీరు స్వయంగా గాని, మీ వకీలు ద్వారా కానీ పై కోర్టులో ఉదయం గం॥ 10-30 ని॥లకు హాజరై మీకు గల అక్షేపణలను తెలియజేయవలెను లేని యెడల కేసును మీరు పరోక్షమున తీర్మానించబడును.

S. శ్రీనివాస మూర్తి, B.A., B.L.
DHr తరపున న్యాయవాది, నెల్లూరు.

దసరా శుభాకాంక్షలు

ప్రజాశక్తి-ఉదయగిరి :మత సామ్రాస్యంగా ప్రతి వ్యాపారి జరుపుకునే పండుగ దసరా పండుగ అని వైసిపి మండల కో ఆప్షన్స్ సభ్యులు సుభాని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో దసరా పండుగ జరిపే ప్రతి ఒక్కరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి సంతోష ఆనందాలతో దసరాను జరుపుకోవాలని కోరారు.

రైతు ఉపయోగాలపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి:

మండలంలో వ్యవసాయ రైతులకు ప్రస్తుత అందుతున్న ఉపయోగాలపై అప్ప సముద్రం గుడి నెరవ గ్రామ రైతులకు మం డల వ్యవసాయ అధి.కారి విజయభాస్కర్ అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బుధ వారం పొలం పిలుస్తోంది కార్యక్రమం ను అప్ప సముద్రం గుడినరవా గ్రామములలో సిబ్బందితో రైతులకు అవగాహన కల్పించారు.

In The Court of the Principal District Judge : Nellore
E.P. No. 81 / 2024
O.S.No. 197 / 2018

Syed Hafeez - D.Hr / Plaintiff
Vs
1. Chintha Chandran
2. Chintha Vijaya Kumari - J.Drs / Defendants

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్స్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే22-10-2025**దిన **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE OF PROPERTY

Nellore District Registration Nellore Sub-Registration - SPSR Nellore District - Nellore Municipal Corporation Nellore city, Nellore Bit-1 Magunta Layout adjacent to Mini bypass road - Annamaya Circle- DTP approved layout bearing No. 101/95 Plot No. 853 an extent of 64.64 ankanams or 432.376 sq. meters of site bearing door No. 247-48 having an extent of 4165 sq feet of RCC building in seller an extent of 4165 sq. feet of RCC building in ground floor an extent of 4165 sq. feet of RCC in 1st Floor 4165 of RCC building in 2nd floor and extent of 4165 sq. feet of RCC building in 3rd floor within the following **boundaries:- East:** Mini bypass road, **South :** Mini bypass road, **West:** Site in Plot No. 846, 847 and 848, **North:** Site in plot No. 854.

DHR Value of Rs.3,50,00,000/-
Amin Value of Rs.5,00,00,000/-
Market Value of Rs.6,00,00,000/-

పి. ఉమామహేశ్వర్, బి.కాం., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the Principal District Judge : Nellore
E.P. No. 70 / 2024
O.S.No. 98 / 2014

Karanam Lakshmi - Decree Holder / Plaintiff
Vs
Kalpam Sujatha - Judgment Debtor / Defendant

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే22-10-2025**దిన **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

SCHEDULE OF PROPERTY

Item No.1 S.P.S.R Nellore District Registration - Buchireddypalem Sub-Registration - Sangam Mandalam - Jangala Kandrika Village and Panchayath - S.No. 44 extent Ac. 0-85 3/4 cents - Ac. 0-20 1/4 cents - wet land - **bounded with : East :** Land belong to Harikumar, **South:** Flood Canal, **West :** Land belong to Rajamma, **North:** Agricultural canal.

Item No.2 S.No.27/1 - extent Ac.0-63 cents - S.No.27/2 extent Ac.0-64 cents - S.No.29/3 extent Ac.0-31 cents - total extent Ac.1-58 cents - dry land - **bounded with: East :** Agricultural Canal, **South :** Land belongs to Nandi Seshamma and Jangala Kandrika Village, **West:** Land belongs to Nandi Seshamma and Nandi Dorababu, **North :** Agricultural Canal.
Total extent of item 1 and 2 Ac.2-43 cents.

DHR Value of Rs.15,00,000/-
Field Assistant Value
Item No.1 & 2 Rs.26,10,800/-
SRO Value of Rs. 36,04,800/-

ఎన్.సుధీర్ రెడ్డి, బి.కాం., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

In The Court of the Principal District Judge : Nellore
E.P. No. 907 / 2022
O.S.No. 161 / 2012

Duggireddy Brahmananda Reddy - Petitioner / D.Hr
Vs
Chintala Padmavathi - Respondent / J.Dr

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు జె.డి.ఆర్ తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని **తే22-10-2025**దిన **ఉదయం 10.30 గంటల** నుండి **సాయంత్రం 5 గంటల** లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలం పాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాటపాడుకొనవచ్చును.

E. P. SCHEDULE

SPSR Nellore District - Gudur Registration District - Muthukur Sub Registration, Mandal, Krishnapatnam Panchayat, Krishnapatnam Village, Sy.No.351/1A, an extent of 120 ankanams of house site, in it 672 Sq.ft of RCC house, 80 Sq.ft of ACC roof, latrine, Bathroom, 275 feets of compound wall bounded by: East : Road to some extent & compound wall of this site adjacent to Chinthala Padmavathi site & House to some extent, South: Compound wall of this site adjacent to the house of Gudali Subba Rama Sarma house & site, West : Compound wall of this site adjacent to the hosue of Komari Papaiah Site. North: Compound wall of this site adjacent to the Sandu Passage.

DHR Value of Rs.25,00,000/-
Field Assistant Value of Rs.55,00,000/-

పోతురాజు వేణుగోపాల్, బి.ఎస్‌సి., బి.ఎల్.,
డిక్రీ హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **9440096135**